# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 03 అక్టోబరు, 2026 | పేజీలు : 08


## ఇండ్లు కోల్పోతున్న వారికి నష్టపరిహారం ఇవ్వాలి

### పునరావాసం కల్పించాలి: ఎమ్మెల్యే చాడ



వివరాలు మెయిన్‌లో...

# జైలు జీవితం మార్పునకు వేదిక కావాలి

### స్కిల్స్ పెంచుకొని, చదువు నేర్చుకుని సత్ప్రవర్తనతో సమాజంలోకి రావాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా



**ప్రజాపక్షం/కరీంనగర్:** జైలు జీవితం మార్పునకు వేదిక కావాలని..గతం గురించి ఆలోచించకుండా ఇక్కడున్న సౌకర్యాలతో స్కిల్స్ పెంచుకుంటూ, చదువు నేర్చుకుంటూ బయటకు వెళ్లిన తర్వాత మంచి పౌరులుగా ఉన్నత స్థాయిలో ఉండేలా బాటలు వేసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ..ఖైదీలకు సూచించారు. మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి శివకుమార్, కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), శ్రీనివాస్ రెడ్డి (రెవెన్యూ) హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జైలు సిబ్బంది.. ఖైదీల సంక్షేమం, నైపుణ్యాలు పెంచేందుకు అందిస్తున్న శిక్షణ వివరాలు, పెట్రోల్ బంకు, అప్రెంటిషిప్ ద్వారా కల్పిస్తున్న ఉపాధి, వసతి, కౌన్సెలింగ్, వైద్య సౌకర్యాలు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఖైదీల కుటుంబ సభ్యుల్లో అనారోగ్యం బారిన పడితే అవసరమైన వైద్యసాయం, వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా ఖైదీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు.ఖైదీల సంక్షేమం కోసం జైలు వెల్ఫేర్ సొసైటీ తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.జైలు జీవితం ఖైదీలలో పరివర్తన తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా జడ్జి శివకుమార్ మాట్లాడుతూ సత్యం, అహింస అనే ఆయుధాలు ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు గాంధీజీ అని పేర్కొన్నారు. జైలు అంటే శిక్షించే స్థలం కాదని.. ఖైదీలను సంస్కరించే ప్రదేశమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో మహాత్మా గాంధీ ఎన్నో రోజులు జైలు జీవితం గడిపారన్నారు. గాంధీజీ జైలు జీవితంలోనే క్రమశిక్షణ నేర్చుకొని రామాయణం ఇతర పుస్తకాలు చదివి జ్ఞానం పెంచుకున్నారన్నారు. జైలు జీవితం శిక్షకాలం కాదని ఆధ్యాత్మిక శిక్షణ కేంద్రం అని గాంధీజీ చెప్పినట్లు జడ్జి పేర్కొన్నారు. ఖైదీల సంక్షేమానికి వైద్య సేవలు, ఉల్లాసంగా గడపడానికి యోగ విద్య , ఇతర ఆటల పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సెక్రటరీ యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ జైలుకు వచ్చిన తర్వాత స్వేచ్ఛ అంటే తెలుస్తుందని.. కోపం, ప్రతీకారం తగ్గించుకోవాలని ఖైదీలకు సూచించారు. సమస్య వచ్చినప్పుడు ఆందోళన చెందకుండా, భావోద్వేగాలను నియంత్రించుకొని ప్రశాంతంగా ఆలోచించి ముందుకు సాగాలని పేర్కొన్నారు. గతం మన చేతుల్లో లేదని.. మన భవిష్యత్తు ఎలా ఉండాలో నిర్ణయించుకొని ముందుకు సాగాలని ఖైదీలకు సూచించారు. జైలు నుంచి బయటకు వెళ్లేటప్పటికీ మన కుటుంబ సభ్యులకు మనలో మారిన మనిషి కనిపించాలన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఇక్కడున్న సౌకర్యాలు, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణను సద్వినియోగం చేసుకొని బాధ్యత కలిగిన మనిషిలాగా బయటకు వెళ్లాలని ఖైదీలకు సూచించారు. కోపంలో నిర్ణయం తీసుకుంటే తర్వాత బాధపడతారని.. కొత్త ఆలోచనలతో మనల్ని మనం ఆవిష్కరించుకోవాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ఖైదీలు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సద్వినియోగం చేసుకొని చదువుపై దృష్టి సారించాలని సూచించారు. డీఎంహెచ్వో రాజగోపాల్ మాట్లాడుతూ.. ఖైదీలకు అందిస్తున్న వైద్య సౌకర్యాలు, కౌన్సిలింగ్ వివరించారు.ఈ సందర్భంగా అతిథులను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా కళాకారుల పాటలు, చిన్నారుల నృత్యాలు అలరించాయి. అనంతరం పాటల పోటీల్లో ప్రతిప కనబరిచిన ఖైదీలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జైలు శాఖ అధికారులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ప్రగతికి పునాది : ఎమ్మెల్యే పాల్వాయి



వివరాలు మెయిన్‌లో...

## ఆరోగ్య భద్రత కోసం రోడ్డెక్కిన వర్కింగ్ జర్నలిస్టులు




వివరాలు మెయిన్‌లో...

## రైతు బిడ్డగా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి



వివరాలు మెయిన్‌లో...

## సిఎం సభతో బిఆర్ఎస్ నాయకులకు మైండ్ బ్లాక్




ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ విజయవంతం కావడంతో బిఆర్ఎస్ నాయకులకు మైండ్ బ్లాక్ అయి మతి భ్రమించి మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. గురువారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ నేతలు మాట్లాడిన మాటలను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో లక్ష మందికి పైగా హాజరు అయ్యారని జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామం నుంచి ప్రజలు తరలివచ్చి సభ విజయవంతం చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి భారీ ర్యాలితోపాటు సభను విజయవంతం చేసిన రాజన్న సిరిసిల్ల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ నేతలు అబద్దాలు మాట్లాడారని విమర్శించారు. రేవంత్ రెడ్డి సభతో కేటీఆర్ గుండె లబ్ డబ్ అనకుండా రేవంత్ రేవంత్ అని కొట్టుకుంటుందని ఎద్దేవా చేశారు. కెటిఆర్ 2006లో హోటల్ పెట్టుకున్నా అంటున్నావ్ 2009 అఫిడవిట్‌లో రాశా అంటున్నావు ఇప్పుడు మూడు హోటళ్లు ఉన్నాయంటున్నావ్ అది నీ వ్యాపారం అయితే సిరిసిల్ల ప్రజల కష్టాలు ఎవరి బాధ్యత అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. నేతన్నల మగ్గం మూగబోతుంటే నీ హోటళ్ల గదులు పెరిగాయా అని ఆరోపించారు. సిరిసిల్ల నిన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నువ్వు సిరిసిల్లకు ఏమిచ్చావ్ అని నిలదీశారు. కేటీఆర్ నీకు ఈ హోటళ్లు ఎలా వచ్చాయో, ఆస్తుల లెక్క, పెట్టుబడుల మూలం, సిరిసిల్లకు చేసిన పని ఈ మూడు ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ సిరిసిల్ల ప్రజలు గమనిస్తున్నారని ప్రజల నమ్మకానికి లెక్క చెప్పకపోతే ఈసారి ఎన్నికల్లో నీ లెక్క తేల్చడం ఖాయమని అన్నారు. 2009 నుంచి 2026 వరకు 1400 శాతం ఆస్తులు ఎలా పెరిగాయో సమాధానం చెప్పాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో సిరిసిల్ల గడ్డపై మూడు రంగుల జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప తిరుపతి రెడ్డి, సూర దేవరాజు, గడ్డం నరసయ్య, కౌన్సిలర్ సభ్యులు వెంగళ లీల లక్ష్మీ నరసయ్య, కూరపాటి శ్రీశైలం, బొద్దుల శ్రీనివాస్, రాజు, బైరగోని రమేశ్, కంసాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం)లో చేరిన న్యాయవాది

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** విద్యార్థి నాయకుడిగా,దళిత బహుజన ఉద్యమకారుడిగా, న్యాయవాదిగా ప్రజా సమస్యలపై తనదైన శైలిలో స్పందించే ప్రముఖ న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో సిపిఐ(ఎం) పార్టీలో చేరారు.ఈ సందర్భంగా సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు జగిత్యాల జిల్లా ఇంచార్జి లెల్లెల బాలకృష్ణ పార్టీ కండువా కప్పి ఉమా మహేష్‌ను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ... అనగారిన ప్రజల పక్షాన పోరాడుతున్న నాయకులపై ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కోవడానికి, కార్మికుల సమస్యలపై, ప్రజా ఉద్యమాల్లో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకం అని అన్నారు.ప్రజా సమస్యలు, సామాజిక న్యాయం,అణగారిన వర్గాల హక్కుల కోసం మరింతగా పనిచేయాలనే ఉద్దేశంతో పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకున్నట్లు ఉమా మహేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు సి.ఐ.టి. యూ జిల్లా అధ్యక్షురాలుఇందూరిసులోచన పాల్గొన్నారు.

## గౌడ సంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గౌడ సంఘ భవనంలో శుక్రవారం నిర్వహించిన గౌడ సభ్యుల సమావేశంలో ఇబ్రహీంపట్నం గ్రామ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షుడిగా జిల్లా సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూరెండోసారి తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న సభ్యుల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, అందరి సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని సత్యనారాయణ గౌడ్ తెలిపారు.తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కోతుల బెడదను అరికట్టండి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** గత కొన్ని రోజులుగా మల్లాపూర్ మండల కేంద్రంలో కోతుల బెడద ఎక్కువైందని తక్షణమే వాటిని అరికట్టాలని కోరుతూ గ్రామస్తులు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ కు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు.వందలాది సంఖ్యలో గుంపులు గుంపులుగా చేరి కోతులు మనుషులపై దాడి చేస్తున్నాయని ఇళ్లల్లోకి చేరబడి నిత్యవసర వస్తువులను ఎత్తుకెళ్తున్నాయని, కోతులతో ప్రాణభయం ఉందని నివారణ చర్యలు చేపట్టి గ్రామస్తులకు రక్షణ కల్పించాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మనోహర్ రెడ్డి,ఉప సర్పంచ్ గడ్డం సోమారెడ్డి, పాలకవర్గ సభ్యులు ముప్పిరి రమేష్,ఏనుగంటి నరేష్, ఏనుగు లక్ష్మి లక్ష్మి,ముద్దం శరత్ గౌడ్, క్యాతం సురేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి,గంగా నరసయ్య,రాజారెడ్డి,రాకేష్, రామ్ కిషన్,నరేష్,నవీన్,రాజశేఖర్,తదితరులు ఉన్నారు.

# కూరగాయల సాగుతో అధిక దిగుబడి

**ప్రజాపక్షం/పెద్దపల్లి:**రామగుండం మండలంలోని మల్కాపూర్, జనగామ శివార్ల లోని వివిధ కూరగాయల సాగు క్షేత్రాలను మండల ఉద్యాన విస్తరణ అధికారి బోడుకల రాము శుక్రవారం రోజున సందర్శించి,కూరగాయల సాగులో ఆధునిక పద్ధతులు, అధిక దిగుబడులు, ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న వివిధ రాయితీ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రైతు సాయం నాగ రాజు,సంగీత సాగు చేస్తున్న దొండ టమాటా,బీర,బోడ కాకర,కీరా,సొరకాయ చిక్కుడు పంటలను పరిశీలించారు.ఈ పంటలు అధిక దిగుబడినిస్తూ పెద్దపల్లి & గోదావరిఖని మార్కెట్‌లో మంచి ధరలు లభించడంతో రైతుకు మంచి ఆదాయం వస్తోందని తెలిపారు.అలాగే వెదురు కర్రలను ఆధారంగా చేసుకుని సాగు చేస్తున్న దొండకాయ పంటను పరిశీలించారు. కూరగాయల సాగులో ఆధార కర్రల ఏర్పాటుకు ఉద్యాన శాఖ ద్వారా హెక్టారుకు రూ.10,000 వరకు రాయితీ, శాశ్వత పందిళ్ల నిర్మాణానికి హెక్టారుకు రూ.1.00 లక్ష వరకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు.మల్చింగ్ షీట్‌కు హెక్టారుకు రూ.20,000 వరకు రాయితీతో పాటు టమాటా, మిరప,వంకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, క్యాప్సికమ్ తదితర కూరగాయల నాణ్యమైన నార్లను ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు. పంటల అంతర కృషి పనుల కోసం మినీ ట్రాక్టర్లు, పవర్ స్ప్రేయర్లు వంటి వ్యవసాయ యంత్రాలను 50 శాతం రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ కూరగాయల సాగు ద్వారా రైతులు అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు.అలాగే కూరగాయ పంటలు సాగు చేసే రైతులకు బిందు(డ్రిప్ )& తుంపరా సేద్యం(స్ప్రింక్లరు) పరికరాలు రాయితీ పై అందుబాటులో ఉన్నాయి.ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఉద్యాన శాఖ అందిస్తున్న వివిధ రాయితీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాలని మండల ఉద్యాన విస్తరణ అధికారి బోడుకల రాము కోరారు.రైతులు సాయం నాగ రాజు,కోరే సంగీత తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయ జట్టు అద్భుత ప్రదర్శన

**ప్రజాపక్షం /కరీంనగర్ టౌన్ :** కరీంనగర్ పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కరీంనగర్ విద్యార్థుల హాకీ జట్టు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. హైదరాబాద్ రీజియన్ (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) తరపున ప్రాతినిధ్యం వహించిన కరీంనగర్ కేంద్రీయ విద్యాలయ అండర్14 హాకీ జట్టు ఢిల్లీలో జరిగిన ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచింది. పాఠశాల ప్రిన్సిపల్ పంకజ్ కుమార్, హాకీ కోచ్/పిఇటి వివేక్ రన్వాల్ పర్యవేక్షణలో విద్యార్థులకు ప్రతిరోజు ప్రత్యేక శిక్షణ అందించారు. అనంతరం హైదరాబాద్ రీజియన్ స్పోర్ట్స్ మీట్‌కు ఎంపికైన జట్టు ఉప్పల్ నంబర్1కెవి, గచ్చిబౌల్ స్టేడియంలో జరిగిన పోటీల్లో తాము ఆడిన అన్ని మ్యాచ్‌లలో ఘన విజయం సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ విజయానికి అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన సమ్మర్ క్యాంపులో హాకీ కోచ్ హమీద్, రింకూ సింగ్ అందించిన ప్రత్యేక శిక్షణ కూడా దోహదపడింది. జట్టు అద్భుత విజయంపై ప్రిన్సిపల్ పంకజ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కోచ్/పీఈటీ వివేక్ రన్వాల్ , ఆర్ట్ టీచర్ మిథున్ కష్యప్‌తోపాటు జట్టు సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. హైదరాబాద్ రీజియన్‌కు జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించి పాఠశాలకు, కరీంనగర్‌కు కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన విద్యార్థులకు కోచింగ్ సిబ్బందికి పాఠశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపారు.

## పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి



**ప్రజాపక్షం /రాజన్న సిరిసిల్ల :** గాంధీజీ ఆశయాలను పాటిస్తూ సిరిసిల్ల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సిరిసిల్ల పురపాలక సంఘం కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ వేడుకలను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి, కమీషనర్ ఎం.డి.ఖాదిర్ పాషా హాజర్ర మాట్లాడారు. పరిశుభ్రత అనేది కేవలం మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని ప్రజలందరూ భాగస్వాములైనప్పుడే మన పట్టణం సంపూర్ణంగా పరిశుభ్రమైన స్వచ్ఛత పట్టణంగా తీర్చిదిద్దగలమని అన్నారు. మున్సిపల్ విప్ బుర్ర మల్లికార్జున్, కౌన్సిలర్ సభ్యులు ఎర్రం వెంకట్రాజ్యం, మామిడాల మహేశ్, బుర్ర నారాయణ గౌడ్, కూర భాగ్యలక్ష్మీ దేవరాజ్, మెరుగు మంజుల శ్రీనివాస్, ఎలుక వెంకటేశం, లింగంపల్లి గంగరాజు, ఆడెపు చంద్రకళ ప్రభాకర్, అడిచెర్ల రూప సాయి కృష్ణ, గెంట్యాల శ్యామల శ్రీనివాస్, మంచే రేణుక శ్రీనివాస్, పోషికంటి రమ్య సత్యనారాయణ, కొండ వర్షిని నరేశ్, బత్తుల రమేశ్, రిక్కుమల్ల రజిత సంపత్, కోతప్పన్ సభ్యులు సయ్యద్ సోహెల్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# నూతన మీడియా కమిషన్ రక్షణ చట్టం తేవాలి

### నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ ఐజేయూ జాతీయ కార్యవర్గ సమావేశం తీసుకున్న కీలక నిర్ణయం మేరకు,మహాత్మా గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని టీయూడబ్ల్యూజేఐజేయూ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పాత్రికేయుల డిమాండ్ల దినం కార్యక్రమాన్ని నిర్వహించారు.సమాజంలో నిరంతరం వార్తల సేకరణ కోసం కష్టపడే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని,వారి హక్కులను సమర్థవంతంగా పరిరక్షించాలని కోరుతూ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి,నివాళులర్పించారు.అనంతరం సమాజం కోసం ప్రాణాలు అర్పించిన అమర జర్నలిస్టుల స్మారకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు.జర్నలిస్టుల హక్కులు మరియు భద్రతను తక్షణమే కాపాడాలంటూ పాత్రికేయులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుని సంబంధిత అధికారులకు తమ డిమాండ్లతో కూడిన సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యుజెఐజెయుజిల్లా అధ్యక్షులు మల్లవర్జుల వంశీ విద్యానంద్,జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభమైన పత్రికారంగం, మీడియా సిబ్బంది రక్షణ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రంగంలోకి దిగి రక్షణ చర్యలు తీసుకోవాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు .ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా నగదు రహిత వైద్య సేవలు అందించేందుకు వీలుగా హెల్త్ కార్డులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామీణ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే పాత్రికేయులందరికీ ఆర్టీసీ బస్సులలో పూర్తి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సుదీర్ఘకాల డిమాండ్లను వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని,లేనిపక్షంలో భవిష్యత్తులో జిల్లావ్యాప్తంగా శాంతియుత పద్ధతిలో పెద్ద ఎత్తున పోరాటాలు,ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతామని హెచ్చరించారు. టియుడబ్ల్యుజెఐజెయుకు చెందిన ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియాకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, నియోజకవర్గ,మండల స్థాయి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్సులు ఆపడం లేదంటూ గ్రామస్థుల రాస్తారోకో

**ప్రజాపక్షం / జమ్మికుంట :** కరీంనగర్ జిల్లా శాలపల్లి ఇందిరానగర్ గ్రామంలో ఆర్‌టిసిబస్సులు ఆపడం లేదని ఆరోపిస్తూ గ్రామ ప్రజలు ఆందోళనకు దిగారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట హుజురాబాద్‌జమ్మికుంట ప్రధాన రహదారిపై గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ పాలకవర్గం బైఠాయించి నిరసన తెలిపారు. హుజురాబాద్‌జమ్మికుంట ప్రధాన రహదారిపై నిత్యం వందలాది ఆర్‌టిసి బస్సులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ శాలపల్లి ఇందిరానగర్ గ్రామంలో బస్సులు నిలపడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని పలుమార్లు హుజురాబాద్ ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆరోపించారు. దీంతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్నామని అన్నారు. ఇప్పటికైనా గ్రామంలో బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్, ఉప సర్పంచ్ అశోక్, జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి రోజున యథేచ్ఛగా మాంసం విక్రయాలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** గాంధీ జయంతి రోజున పెద్దపల్లి పట్టణంలోని మటన్ మాంసం వ్యాపారస్తులు జోరుగా మాంసం విక్రయాలు జరిపారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ అధికారులు ఇండ్ల వద్ద మాంసం అమ్ముతున్న వ్యాపారస్తులను గుర్తించి తూతూ మంత్రంగా జరిమానాలు విధించినట్లు సమాచారం. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచి వ్యాపారస్తులకు జరిమానాలు విధించడంలో ఆంతర్యం ఏమిటో అధికారులకే తెలియాలని పలువురు చర్చించుకుంటున్నారు. గాంధీ జయంతి రోజున మాంసం విక్రయాలు జరుపకూడదని తెలిసినా కూడా వ్యాపారస్తులు అమ్మకాలు కొనసాగించడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గాంధీ జయంతి రోజున మాంస విక్రయించిన వ్యాపారస్తులను గుర్తించి వారి షాపుల లైసెన్సులు రద్దుచేసి, కఠినంగా శిక్షించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ ను ఫోన్ లో సంప్రదించడానికి ప్రయత్నించగా ఫోన్ అందుబాటులో లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఖమ్మంపల్లిలో ఘనంగా బతుకమ్మ సాంగ్ షూటింగ్ ప్రారంభం

**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో బతుకమ్మ ప్రత్యేక గీతం షూటింగ్ కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రారంభమైంది.తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఈ ప్రత్యేక సాంగ్ రూపకల్పన చేస్తున్నారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆరవెస్ నంద షూటింగ్‌ను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు,చిత్ర బృందం ఆయనకు ఘనంగా స్వాగతం పలికి,శాలువాతో చిరు సత్కారం చేశారు.ఈ బతుకమ్మ గీతానికి విశ్వరామ్ గౌడ్ రచయితగా వ్యవహరించగా,శృతి,శ్రీనివాస్ ఆలపించారు. దేవేందర్ డాన్స్ మాస్టర్‌గా నృత్య రీతులను సమకూర్చుతుండగా, నటిగా మానస నటిస్తున్నారు.ఈ సాంగ్‌కు అజయ్, సాయి కెమెరామెన్‌లుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు,స్థానిక ప్రజలు,బతుకమ్మ సాంగ్ టీమ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్‌టిపిసిలో.. 'స్వచ్ఛతా పఖ్వాడా'!



**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఎన్‌టిపిసి రామగుండం విద్యుత్తు ప్రాజెక్టులో గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛతా పఖ్వాడా 2026 ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పరిశుభ్రత, సుస్థిరత, పర్యావరణ బాధ్యతకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తూ పలు కార్యక్రమాలు చేపట్టారు. ప్రధాన స్టేడియంలో గాంధీ జయంతి సమారోహ నిర్వహించి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్కేటింగ్ రింక్ సమీపంలో భారీ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పరిశుభ్రత కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. అనంతరం కాకతీయ ఆడిటోరియంలో స్వచ్ఛతా పఖ్వాడా2026 ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీజీఎం(తెలంగాణ) ముకుల్ రాయ్, జీఎం(ఓఅండ్ఎం) మనీష్ ఆగర్వాల్, అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు చేయూత

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని మార్కండేయకాలనీకి చెందిన గుర్రం అరుణ్ కుమార్ తన తండ్రి గుర్రం శ్రీనివాస్ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. గాంధీ జయంతి సందర్భంగా ఇందిరానగర్1లోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు దుప్పట్లు పంపిణి చేశారు. పిల్లలకు పండ్లు, బిస్కెట్లు అందజేశారు. అంగన్వాడీ ఉపాధ్యాయురాలు జి.రజిత, సహాయకురాలు అరుణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## లక్కారంలో మెగా రక్తాదాన శిబిరం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం గ్రామంలో రజిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో,కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ సౌజన్యంతో తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం శుక్రవారం మెగా రక్తాదాన శిబిరాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరంలో మాజీ ఎంపీపీ,గ్రామ సర్పంచ్ అత్తె చంద్రమౌళి, రజిత ఫౌండేషన్ ఆర్గనైజర్ మొగిలి శ్రీనివాస్, ఉప సర్పంచ్ చల్లూరి రాజు కుమార్, వార్డు సభ్యులు మదాసి శ్రీకాంత్, భాషవేనా ఈధాలు,పాటు గ్రామ యువకులు రాజ్ కుమార్,బర్ల కొమురయ్య, వేణు, నరేష్, శం కర్, పుల్లూరి బాపు, ప్రవీణ్ తోపా టు గ్రామస్తులు సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జ యప్రదం చేశారు.

## ఓడేడులో రూ.35 లక్షలతో సిసి రోడ్డు పనుల ప్రారంభం

**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ రాష్ట్ర ఐటి, భారీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో శనివారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.35 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారికంగా ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి, మాజీ ఎంపిటిసి శీలం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల సత్యనారాయణరావు, కోటగిరి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఈ నూతన సిసి రోడ్డు పూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావుతో పాటు ముత్తారం మండలంలోని వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధు లు,ఎస్సీ, బీసీ,మైనార్టీ సెల్ నాయకులు, కా ర్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిమాండ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి

**ప్రజాపక్షం/జగిత్యాల :** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు,బెజ్జంకి సంపూర్ణ చారి లు డిమాండ్ చేశారు.ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా జగిత్యాల మంచినీళ్ల బావి వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏ ఓ కిషన్ కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు మాట్లాడుతూ.. బెంగళూరులో జరిగిన ఐజేయూ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. మీడియా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, రద్దు చేసిన చట్టాల స్థానంలో జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు,ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను పరిరక్షించడంతో పాటు మీడియా కార్మికుల సామాజిక,ఆర్థిక భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిలిపి వేసిన రైల్వే పాసులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక, చట్టపరమైన సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో హెల్త్ కార్డులు మంజూరు చేసి క్యాష్‌లెస్ వైద్య చికిత్స అందించాలని టీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి,డిజిటల్ మీడియా కమిటీ సభ్యులు టీవీ సూర్యం,దాడుల కమిటీ సభ్యుడుసభ్యుడు ఆదిల్, ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి మండల ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోప) ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. శుక్రవారం ధర్మపురిలోని ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పురస్కారం అందుకున్న కూరగాయల చంద్రశేఖర్, జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన దొంతుల శ్రీధర్, ధర్మపురి మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నాగమళ్ళ శ్రీహితలను ఆవోప ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆవోప ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అభినందనీయమని, ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం ద్వారా వారి సేవలను గౌరవించడంతో పాటు ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తినిచ్చే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవోప అధ్యక్షులు రంగ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు జక్కు రవీందర్, ఆర్థిక కార్యదర్శి అక్కనపెల్లి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు, మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు సాయిని శ్రీనివాస్, పిన్న శ్రీనివాస్,గుణిశెట్టి రవీందర్, గందే శ్రీనివాస్,జొన్నల విజయ్, కొండ వినయ్, కూరగాయల సంతోష్,జక్కు దేవేందర్, చెట్ల మహేష్,చాడ శ్రీనివాస్,మున్సిపల్ కౌన్సిలర్ జక్కు పద్మ,బంధుమిత్రులు,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## వేములవాడలో కాంగ్రెస్ మైనార్టీ నేతలకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా షాహిద్ పాషా, వేములవాడ కాంగ్రెస్ మైనార్టీ ప్రెసిడెంట్‌గా అబ్దుల్ రజాక్ ఎన్నికైన సందర్భంగా వేములవాడ పట్టణంలోని శుభాష్‌నగర్ మొహమ్మదియా మసీదులో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ముస్లిం టౌన్ కమిటీ మాజీ అధ్యక్షుడు అక్రమ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతనంగా నియమితులైన షాహిద్ పాషా, అబ్దుల్ రజాక్‌లను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షాహిద్ పాషా మాట్లాడుతూ, తనను రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమించినందుకు ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్‌కి, కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల మైనారిటీ సెల్ అధ్యక్షులు రియాజ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకత్వం సూచనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా బాధ్యతలను నిర్వహిస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని తెలిపారు. మైనార్టీ వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి నియోజకవర్గంలో చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ముస్లింల కోసం ఫంక్షన్ హాల్ నిర్మాణం,



కబరస్తాన్‌లో రోడ్డు సౌకర్యం కల్పించడం, అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మైనార్టీ వర్గాలకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని షాహిద్ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మదియా మసీదు సదర్ షేక్ ఇమామ్, వైస్ సదర్ షేక్ షరీఫ్, క్యాషియర్ అజ్మత్ భాయ్, ఇంతియాజ్, ఇమ్రాన్, షేక్ అహ్మద్, ఎం.ఏ. రఫీక్, జామే మసీదు అధ్యక్షుడు నవాబ్ ఖాన్, షేక్ యూసుఫ్, షబ్బీర్, ఫసి, బాబు జానీ, సోహెల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్స్యూమర్ రైట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా




### 85 మందికి ఉద్యోగ అవకాశం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** కన్స్యూమర్ రైట్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగుల కోసం శుక్రవారం రోజున జమ్మేళ నిర్వహించినట్లు కన్స్యూమర్ రైట్స్ జిల్లా అధ్యక్షులు మడ్డి శ్రవణ్ తెలిపారు.హైదరాబాద్ కు చెందిన ఆద్య టాక్స్ సొల్యూషన్ కంపెనీలో పెద్దపెల్లి జిల్లాకు చెందిన 85 మంది నిరుద్యోగులు ఉద్యోగం పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్స్యూమర్ రైట్స్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు జాబ్ మేళా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ జాబ్ మేళాలో కంపెనీ ప్రతినిధులతో పాటు జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి ఇసాక్,ఆర్గనైజ్ సెక్రెటరీ పూదరి అనిల్,సి ఆర్ ఓ నాయకులు మచ్చ మహేష్, రాము, ప్రశాంత్, అనిల్ కుమార్, సంతోష్, పాల్గొన్నారు.

## విజిపిపి ప్రణాళికలకు ఏకగ్రీవ ఆమోదం

**ప్రజాపక్షం/ముత్తారం :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మైదంబండ గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ బియ్యని శివకుమార్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ సమగ్ర పురోగతి కోసం రూపొందించిన వీజీపీపీ విలేజ్ గ్రామ పంచాయతీ ప్రణాళిక పై ఈ సభలో కూలంకషంగా చర్చించి, గ్రామ ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బియ్యని శివకుమార్ మాట్లాడుతూ..రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ,సంపూర్ణ సహకారంతో గ్రామం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కొనియాడారు. గ్రామంలో ఇప్పటికే విజయవంతంగా పూర్తయిన పనులను ప్రస్తావిస్తూ,మంత్రి సహకారంతో భవిష్యత్తులో చేపట్టబోయే నూతన అభివృద్ధి పనుల కార్యాచరణను గ్రామ ప్రజలకు సవివరంగా తెలియజేశారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముత్తారం ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ,గ్రామ సమగ్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతైనా అవసరమని పేర్కొంటూ పలు విలువైన సలహాలు,సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల రామస్వామి,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేగంగా సాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం వేగంగా ముందుకు సాగుతోంది. శుక్రవారం గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు బియ్యని లక్ష్మీ తిరుపతి నూతనంగా నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటి స్లాబ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు,మైదంబండ గ్రామ సర్పంచ్ బియ్యని శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై,స్థానిక వార్డు సభ్యులతో కలిసి స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బియ్యని శివకుమార్ మాట్లాడుతూ.. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వం,ప్రజాప్రతినిధుల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూస్తామని నమ్మకాన్ని వ్యక్తపరిచారు. లబ్ధిదారులు ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ,నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమం లో స్థానిక వార్డు సభ్యులు,లబ్ధిదారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం.. క్రీడాకారులకు పూల మొక్కలతో స్వాగతం

**ప్రజా పక్షం/వేములవాడ టౌన్ :** వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, జిల్లా కబడ్డీ కమిటీ ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో పాల్గొంటున్న జట్లకు,



క్రీడాకారులకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అభినందనలు తెలపడంతో పాటు శుభాకాంక్షలు అందించారు. క్రీడాకారుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ, వారి సౌకర్యార్థం వేములవాడ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా పివిసి/ఫోమ్ మ్యాట్‌పై ఈ కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మైదానంలో ఆటగాళ్లు ప్రమాదవశాత్తు కింద పడినప్పుడు తీవ్ర గాయాలు కాకుండా నివారించడానికి, సురక్షితమైన వాతావరణంలో పోటీలు సాగేందుకు ఈ మ్యాట్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదల మరియు జట్టు సమన్వయంతో ఉత్సాహంగా ఆడి తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, నిర్వాహకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలు ఆచరణీయం

ప్రజాపక్షం / పెంచికలపేట్ : మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాల్లో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీనివాస్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అలాగే చెడ్వాయి, ఎల్లూర్, ఎల్కపల్లి తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, అధికారులు బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రగతికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్

ప్రజాపక్షం / జన్నారం : గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీలో ఆమె ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో గ్రామంలో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులు, పలు అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అప్పల జలపతి, పంచాయతీ కార్యదర్శి రేగొండ రాహుల్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకెపి సిబ్బంది, ఎఎన్ఎంలు, అగ్నిమాపక, పోలీసు, విద్య, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలి

ఎస్ రాజశేఖర్ హెచ్చరిక

ప్రజాపక్షం / చెన్నూరు : వాహనదారులు ప్రయాణాల్లో తప్పనిసరిగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని చెన్నూరు ఎస్ఐ రాజశేఖర్ స్పష్టం చేశారు. స్థానిక ఆటో స్టాండ్ వద్ద శుక్రవారం ఆటో డ్రైవర్లకు పోలీసు సిబ్బందితో కలిసి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, మితిమీరిన వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రాణాలకే ప్రమాదకరమన్నారు. డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనాలకు ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. నిత్యం ప్రత్యేక వాహన తనిఖీలు చేపడతామని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.



## డిఎలు విడుదలతో హర్షం వ్యక్తం చేసిన టిఎన్‌జిఒ

ప్రజాపక్షం/నిజామాబాద్ : రెండు డిఎ విడుదల కోసం కేబినేట్ ఆమోదం పట్ల సిఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఉద్యోగ జెఎసి, టిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు జిల్లా చైర్మన్ సుమన్‌కుమార్ నాశెట్టి ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. టీజీఈ జెఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ ఏలూరి శ్రీనివాస్‌రావు, హుస్సేనికు కృతజ్ఞతలు ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రధాన సమస్యల్లో ఒక్కటైన పెండింగ్ డిఎల విడుదల కోసం గురువారం క్యాబినెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం రెండు డిఎలను విడుదల చేస్తూ తీర్మానం చేసేందుకు కృషి చేసిన పి. సుదర్శన్‌రెడ్డి, బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్, షబ్బీర్‌అలీ, భూపతిరెడ్డి, జగదీశ్వర్, శ్రీనివాస్‌రావు సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మిగతా పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ప్రధానంగా పీఆర్‌సీ రిపోర్టును తెప్పించుకుని 51 శాతం ఫిట్‌మెంట్‌తో నూతన పేస్కేళ్లు అమలు చేయాలని, మిగిలిన పెండింగ్ డిఎల విడుదల చేయాలని, పెండింగ్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగ పెన్షనర్లకు స్వాంతన చేకూర్చేలా బిల్లులు అన్నీ మంజూరు చేయాలని, సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం అమలు కోసం చర్యలు తీసుకోవాలని, హెల్త్ కార్డుల అమలులో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించాలన్నారు



## 45వ సబ్‌జూనియర్ నేషనల్ బాల్‌బ్యాడ్మింటన్‌కు ఎంపికైన స్వప్న



ప్రజాపక్షం/నిజామాబాద్ : 45వ సబ్‌జూనియర్ నేషనల్ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు జిల్లా క్రీడాకారిణి గుగులోత్ స్వప్న ఎంపికైనట్లు జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు గడ్డం శ్రావణ్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30 నుండి ఈనెల 2 వరకు హైదరాబాద్ ఎఎస్‌రావునగర్ మారుతి బాల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్‌లో బాల్‌బ్యాడ్మింటన్ సబ్‌జూనియర్ క్రీడాకారులకు సన్నద్ధత శిబిరం నిర్వహించి ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను 4 నుండి 8వరకు ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోని భిలాయ్‌లో జరిగే 45వ సబ్‌జూనియర్ నేషనల్ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు పంపటం జరిగింది. జిల్లా క్రీడాకారిణి గుగులోత్ స్వప్న తెలంగాణ జట్టుకు ఎంపిక కావటం జరిగింది. సబ్‌జూనియర్ జాతీయ క్రీడా పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి గుగులోత్ స్వప్నను జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు గడ్డం శ్రావణ్‌రెడ్డి, చైర్మన్ ప్రీమియర్ దేవేందర్‌రెడ్డి, పాటర్న్ మానస గణేష్, ప్రధాన కార్యదర్శి బోనగిరి శ్యామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్ రెడ్డి, కోశాధికారి రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా రాజ్‌కుమార్, కాశిరెడ్డి సునీత, రాజేష్, నిర్వహణ కార్యదర్శి నాగేష్, నరేందర్, కామారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.నర్సింగ్‌రావు, కృష్ణమూర్తి, బాల్‌బ్యాడ్మింటన్ సంఘం కార్యవర్గ సభ్యులు సురేష్, మాధురి, భాగ్యశ్రీ, ఆనంద్, కార్తీక్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

# జైలు గోడల మధ్య గాంధీ బాట

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్: మనిషికి పశ్చాత్తాపానికి మించిన పరివర్తనలేదని ఎస్‌సి ఎస్‌టి ప్రత్యేక న్యాయమూర్తి, రెండవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎస్. నారాయణ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ సెంట్రల్ జైల్లో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జైలు సూపరింటెండెంట్ పి. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్‌సి ఎస్‌టి ప్రత్యేక న్యాయమూర్తి, రెండవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎస్. నారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గాంధీజీ సంస్మరణ వార దృక్పథం, విడుదల అనంతరం ఖైదీల పునరావాసం, నైపుణ్యాభివృద్ధి ఆవశ్యకతను నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా జైలు ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన నర్సరీని ప్రారంభించారు. అనంతరం ఖైదీలు తయారుచేసిన వస్తువుల తయారీ యూనిట్లను న్యాయమూర్తులు, అధికారులు ఖైదీల పనితనాన్ని, క్రమశిక్షణను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాములు మాట్లాడుతూ ఖైదీలకు మెరుగైన వైద్యసదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా ఖైదీలకు నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎస్. దిలీప్ కుమార్, ఎక్సైజ్ కోర్టు మెజిస్ట్రేట్ వడ్డి హరికుమార్, జైలర్లు ఎం. తిరుమల్ రెడ్డి, ఎ. శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ జైలర్ మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తప్పదు

టియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్: దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయులు ఎదుర్కొంటున్న కీలకమైన, దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) దేశవ్యాప్త పోరాట పిలుపులో భాగంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నుంచి గాంధీ చౌక్ వరకు పాత్రికేయులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మీడియా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు, మీడియా సంస్థలకు రక్షణ కల్పించేలా ప్రత్యేక కేంద్ర చట్టం తేవాలన్నారు. జర్నలిస్టులకు రక్షణ చట్టాలు పునరుద్ధరించాలని, మీడియా ఉద్యోగుల కోసం కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టుల ఇళ్ళు, ఇళ్ల స్థలాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి క్యాష్ లెస్ వైద్య సేవలు అందించాలని, విధి నిర్వహణలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కఠిన చట్టం తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో టియుడబ్ల్యుజే జిల్లా ప్రధాన కార్యదర్శి టి. అరవింద్ బాలాజీ, కోశాధికారి సిరిగాద ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బొబ్బిలి నర్సయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యుడు గంగాదాస్, సోషల్ మీడియా ప్రతినిధి దేవిదాస్, జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందరాజ్, సాయిరాం, మురళి, ఆర్మూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గంగామోహన్, డిచ్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మురళి, బోధన్ డివిజన్ ఇన్‌చార్జి గంగులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల సాధనకు ఏఐటీయూసీ కట్టుబడి ఉంది

ప్రజాపక్షం/ మావల: రిమ్స్ శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి పూర్తి స్థాయిలో జీఓ అమలు కావడం ఏఐటీయూసీ చేసిన సుదీర్ఘ పోరాటాల ఫలితమేనని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిర్ర దేవేందర్ పేర్కొన్నారు. శుక్రవారం రిమ్స్ బ్రాంచ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొత్తగా కాంట్రాక్ట్ పొందిన ఏజెన్సీలు కార్మికులను వేధిస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్ల శివన్న, దొంగ్రి చందు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజీ జయంతి

ప్రజాపక్షం/భీమ్‌గల్ : మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండ కిషన్‌గుప్తా పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అహింస, సత్యగ్రహం, సత్యం, శాంతి మార్గాలను ఆయుధాలుగా చేసుకుని బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకవచ్చారన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## మతసామరస్య దినోత్సవ ర్యాలీ

ప్రజాపక్షం/నిజామాబాద్ : సీపీఐ ఆధ్వర్యంలో మతసామరస్య దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 122 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం అక్కడ నుండి సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీగా గాంధీచౌక్‌కు చేరుకుని మహాత్మాగాంధీజీ 157వ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సుధాకర్, ఓమయ్యలు మాట్లాడారు. కార్యక్రమంలో రఘురాం, అలీ ఇమ్రాన్, హన్మాండ్లు, గంగారాం, ఫిరోజ్, సురేష్, గోవర్ధన్, ప్రసాద్,రాధకుమార్ పాల్గొన్నారు.

## ఘనంగాగాంధీ జయంతి

ప్రజాపక్షం/నిజామాబాద్ : గాంధేయమార్గం అందరికి ఆదర్శం,అనుసరణీయమని నగర మేయర్ కూరగాయల ఉమారాణి అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గాంధీచౌక్‌లోని మహాత్ముని విగ్రహానికి నగర మేయర్‌తో పాటు అదనపు కలెక్టర్ భుజంగరావు, నగరపాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్ పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ సురక్షిత నీరే లక్ష్యం

మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ నారాయణ

ప్రజాపక్షం / జన్నారం : ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ నారాయణ అన్నారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా శుక్రవారం మండలంలోని ధర్మారం గ్రామపంచాయతీలో హర్ ఘర్ జల్–జల్ అర్పణ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం నీటిని పొదుపుగా వాడుతూ, జల వనరులను సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సర్పంచ్ ఆత్రం గోదావరి మాట్లాడుతూ నీటిని వృథా చేయకుండా కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. భాగంగా జల్ బంధన్, జల్ సంకల్ప్, జల్ వాక్, జల్ అర్పణ్ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా గ్రామస్థులకు నీటి పొదుపుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈఈ నందన వర్మ, పంచాయతీ కార్యదర్శి సర్వ జలంధర్, నాయకుడు రాచకొండ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అహింసతోనే గ్రామాల ప్రగతి సాధ్యం

ఎంపిడిఒ శ్రీపతి బాపూరావు

ప్రజాపక్షం/జైపూర్ : మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గంలో నడిచినప్పుడే గ్రామీణాభివృద్ధి సాధ్యమని జైపూర్ మండల అభివృద్ధి అధికారి శ్రీపతి బాపూరావు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలను ఘనంగా నిర్వహించారు. ఇందారం గ్రామపంచాయతీలో సర్పంచ్ ఫయాజుద్దీన్ అధ్యక్షతన జరిగిన సభకు ఎంపీడీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్ (విజిపిపి)లో భాగంగా ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ఆయా గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కార్యాచరణ నివేదికలు రూపొందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కవ్వాల్‌లో వన్యప్రాణి వారోత్సవాలు ప్రారంభం

ప్రజాపక్షం / జన్నారం : కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో వన్యప్రాణి వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ వారోత్సవాల సందర్భంగా జన్నారం అటవీ ప్రాంతంలో ప్రకృతి నడక (నేచర్ వాక్) కార్యక్రమాన్ని చేపట్టారు. రోళ్లగూడ గూడెం నుంచి రసూల్‌కుంట వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర నిర్వహించిన ఈ నడకలో అటవీ అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు. రసూల్‌కుంట వద్ద ప్రకృతి వేదికను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో బాబా ఖాదర్ వాలి, సిబ్బంది మమత, రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుపై గ్రామస్థుల దాడి.. మద్యం పట్టివేత

ప్రజాపక్షం / జైనూర్ : గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం విధిస్తూ గ్రామసభ తీర్మానించిన కొద్ది గంటల్లోనే అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపును గ్రామస్థులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కందారే లక్ష్మీ బాలాజీ అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో మద్యం విక్రయాలు, బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. అయితే సభ ముగిసిన కొద్దిసేపటికే అందుగూడ వద్ద ఓ ఇంట్లో మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, మహిళలు ఆకస్మిక దాడి చేశారు. ఉపసర్పంచ్ పెందూర్ లచ్చు, నగర్గోజే హనుమంతరావు, గోపాబాయి, గ్రామ పటేల్ పూసం హనుమంతరావు, పేసా మొబిలైజర్ పూసం భీంరావ్, గ్రామ పోలీస్ విక్రమ్ పాల్గొన్నారు.

## కవ్వాల్ మత్స్య సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాపక్షం/జన్నారం : మండలంలోని కవ్వాల్ గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవంగా జరిగాయి. సంఘ ప్రగతిని కాంక్షిస్తూ గ్రామ మత్స్యకారులంతా ఏకతాటిపై నిలిచి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డైరెక్టర్లుగా బాదావత్ శ్రీనివాస్ నాయక్, బోడ కొమురు నాయక్, బోడ విజయ కుమార్, రాథోడ్ దివరావ్, లకావత్ బలిరామ్, లకావత్ తిరుపతి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి గ్రామస్థులు, మత్స్యకారులు అభినందనలు తెలిపారు.

## చెట్లకు డిజిటల్ గుర్తింపు

ప్రజాపక్షం / రెబ్బన : పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండలం రోళ్లపహాడ్ గ్రామపంచాయతీలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గాంధీ జయంతి సందర్భంగా సర్పంచ్ అనుములు రాజేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని చెట్లకు ట్రీ గార్డులు అమర్చి, ప్రతి చెట్టుకు జియో ట్యాగింగ్ చేసే ప్రక్రియను ప్రారంభించారు. అలాగే ప్రతి చెట్టుకు ప్రత్యేక గుర్తింపునిచ్చేలా డిజిటల్ ట్రీ ఆధార్ పేరిట క్యూఆర్ కోడ్ కేటాయిస్తున్నారు. దీని ద్వారా చెట్ల రకం, సంరక్షణ స్థితి, పర్యవేక్షణ వివరాలను భవిష్యత్తులో సులభంగా తెలుసుకునే వీలుంటుంది. ప్రజల్లో బాధ్యత పెంచేలా ప్రతి ఇంటి నుంచి ఒకరిని భాగస్వామిగా చేసి ఈ జియో ట్యాగింగ్ చేపట్టారు. ఎపిఒ, ఉపసర్పంచ్ మదె కుమార్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని టీయుడబ్ల్యూజే(ఐజెయు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టీయుడబ్ల్యూజే జిల్లా శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టు నాయకులు మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం మహాత్ముని విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టీయుడబ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కులు, భద్రత, సంక్షేమానికి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దేశంలో మారుతున్న మీడియా రంగ పరిస్థితులను సమగ్రంగా సమీక్షించి విధానపరమైన సిఫార్సులు చేసేందుకు కొత్త మీడియా కమీషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టులు, మీడియా సిబ్బంది, వార్తా సంస్థల భద్రతకు ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. కొత్త కార్మిక చట్టాలలో విలీనమైన 1955, 1958 నాటి వర్కింగ్ జర్నలిస్టుల ప్రత్యేక చట్టాల ద్వారా గతంలో కల్పించిన హక్కులు, ఉద్యోగ భద్రత, పని గంటలు, వివాద పరిష్కార విధానాలు, సేవల విరమణకు సంబంధించిన రక్షణలను పునరుద్ధరించాలని కోరారు. ప్రింట్, ప్రసార, డిజిటల్ మీడియా ఉద్యోగులకు వర్తించేలా కొత్త వేతన బోర్డును వెంటనే ఏర్పాటు చేసి ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలను సిఫార్సు చేయాలని కోరారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్లస్థలాలు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు వైద్య సదుపాయాలను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రూపిరెడ్డి ప్రకాష్‌రెడ్డి, ఐజెయు కౌన్సిల్ సభ్యుడు కేశెట్టి వంశీకృష్ణ, జిల్లా అధ్యక్షుడు దేగ సత్యం, ప్రధాన కార్యదర్శి పింగిళి సంపత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, రవి రాజ్, అక్రిడియేషన్ కమిటి సభ్యుడు రమేష్‌రెడ్డి, పాత్రికేయులు రాజు, అర్జునపెల్లి రాజేష్, కాచం సతీష్, బిరుదుల దేవరాజ్, చొక్కారపు శ్రీనివాస్, కె.శ్రీనివాస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కెకె ఓసి నిర్వాసితులకు న్యాయం చేయాలి

### దుబ్బగూడెం గ్రామస్థుల డిమాండ్

ప్రజాపక్షం / కాసిపేట : కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ గని వల్ల ముంపునకు గురవుతున్న దుబ్బగూడెం వాసులకు పునరావాసం, ప్యాకేజీ, ప్లాట్ల కేటాయింపులో న్యాయం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం కాసిపేట గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ బదావత్ నీలా అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారిణి నీరటి రాజేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా దుబ్బగూడెం గ్రామస్థులు మాట్లాడుతూ దశాబ్దాలుగా ఇక్కడే నివసిస్తున్న స్థానిక కుటుంబాలను విస్మరించి, బయటి ప్రాంతాల నుంచి వచ్చి వెళ్లిన వారికి ప్లాట్లు కేటాయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యను విన్నవించేందుకు వెళ్తే మందమర్రి జిఎం సైతం కలవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం, రెవెన్యూ అధికారులు వెంటనే గ్రామంలో రీసర్వే నిర్వహించి అర్హులైన ప్రతి స్థానిక కుటుంబానికి ప్యాకేజీ ప్లాట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రత్యేక అధికారిణి స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ సప్దర్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం సుకుమారి, ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు కావ్యసుధ, లక్ష్మి, సంజీవని, రాజ్యలక్ష్మి, పులి శ్రీను, ప్రవీణ్, రాము, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిఎంపై అనుచిత వ్యాఖ్యలు తగవు

### ఎస్‌సి సెల్ జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్

ప్రజాపక్షం / జైపూర్ : సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభ విజయవంతం కావడంతో ఓర్వలేకే బిఆర్‌ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ మంచిర్యాల జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ అన్నారు. జైపూర్ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్, రసమయి బాలకిషన్ అగౌరవంగా, ఏకవచనంతో మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు హుందాగా ఉండాలని, రాబోయే రోజుల్లో ప్రజలే కేటీఆర్‌కు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం జైపూర్ ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు కాసిపేట సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి అల్లూరి స్వామిలను నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్ల విశ్వంబర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గొనె నర్సయ్య, ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీనివాస్, కార్యదర్శి వేముల సతీష్ గౌడ్, సర్పంచ్ కూన భాస్కర్, ఉపసర్పంచ్ శ్రవణ్, నాయకులు అంబల రవి, సంపత్, మంతెన లక్ష్మణ్, ఎరిగిరాల లింగయ్య, పందుగ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

ప్రజాపక్షం / హాజీపూర్ : బాల్య వివాహాలను నిర్మూలించి పిల్లల బంగారు భవిష్యత్తును కాపాడాలని జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా వైద్యారోగ్యశాఖ ఆదేశాల మేరకు మండలంలోని కర్ణమామిడి గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు 18 ఏళ్లు, బాలురకు 21 ఏళ్లు నిండిన తర్వాతే పెళ్లిళ్లు చేయాలని, బాల్య వివాహాల వల్ల చదువుకు దూరమవ్వడంతో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. బాల్య వివాహాల నిరోధానికి, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సభలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు భూమేష్, ఉపసర్పంచ్ గద్దం వెంకటేష్, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల గుర్తింపు

### అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య

ప్రజాపక్షం / జైపూర్ : గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం జైపూర్ మండలం గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వీబీజీ రామ్‌జీ పథకం కింద జాబ్‌కార్డుదారులకు ఉపాధి కల్పిస్తూనే ఇంకుడు గుంతలు, చెక్‌డ్యాంలు వంటి నీటి సంరక్షణ నిర్మాణాలకు పెద్దపీట వేయాలన్నారు. అనంతరం వేలాల గోదావరి తీరంలో 2027 పుష్కరాల కోసం సుమారు రూ.14.30 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఘాట్ నిర్మాణ పనులను పరిశీలించి, భక్తులకు అవసరమైన మౌలిక వసతులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎంపిడిఒ శ్రీపతి బాపు, సర్పంచులు బల్ల వెంకటేష్, దేగ స్వప్న, అధికారులు పాల్గొన్నారు.

## లెక్చరర్ గజెల్లి మోహన్‌కు డాక్టరేట్

ప్రజాపక్షం / బెల్లంపల్లి టౌన్ : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కాంట్రాక్ట్ లెక్చరర్ గజెల్లి మోహన్ రాజస్థాన్‌లోని సన్‌రైజ్ యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ప్రొఫెసర్ యోగేంద్ర కుమార్ పర్యవేక్షణలో పరిపాలనా నిర్ణయాల్లో నైతికత పాత్ర అంశంపై ఆయన పరిశోధన పూర్తి చేశారు. గురువారం నిర్వహించిన ఓపెన్ వైవా అనంతరం వర్సిటీ ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసింది. పిజిలో గోల్డ్ మెడల్ సాధించిన మోహన్ 25 ఏళ్లుగా అధ్యాపక వృత్తిలో కొనసాగుతూ, సామాజిక సేవలో గవర్నర్ అవార్డు, ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పురస్కారాలు పొందారు. మోహన్‌కు డాక్టరేట్ రావడంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపెల్లి శంకర్, అధ్యాపక బృందం, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## పరిశుభ్రతతోనే సామాజిక చైతన్యం

### ఎఫ్ఆర్ఒ పూర్ణచందర్

ప్రజాపక్షం / బెల్లంపల్లి : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని ఎఫ్ఆర్ఒ పూర్ణచందర్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బెల్లంపల్లిలోని సెయింట్ మెరిస్ పాఠశాల ఆధ్వర్యంలో మిషన్ క్లీన్ అండ్ గ్రీన్ 2026 కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 200 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పట్టణంలోని రద్దీ ప్రాంతాల్లో రోడ్లను శుభ్రం చేసి చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం పూర్ణచందర్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, సామాజిక స్పృహ, పరిశుభ్రతపై స్పష్టమైన అవగాహన పెరుగుతాయన్నారు. పరిశుభ్రత కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టిన పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సాయి విఘ్నేశ్వర్, చైతన్య, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## వియత్నాం అధ్యయనానికి ఎస్‌జిటి శ్రీకాంత్ ఎంపిక

ప్రజాపక్షం / జన్నారం : వియత్నాం విద్యా అధ్యయన పర్యటనకు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎంపికయ్యారు. జన్నారం మండలం పొనకల్ ఎంపిపిఎస్ పాఠశాలలో ఎస్‌జిటిగా విధులు నిర్వహిస్తున్న కస్తూరి శ్రీకాంత్ బోధనలో వినూత్న పద్ధతులు అమలు చేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలలో రిసోర్స్ పర్సన్‌గా, జాతీయ స్థాయి దీక్ష పోర్టల్‌లో పాఠ్యాంశాల రూపకర్తగా సేవలందిస్తున్న ఆయన గతేడాది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ క్రమంలో శ్రీకాంత్ ప్రతిభను గుర్తించిన జిల్లా విద్యాశాఖ అధికారి నేతృత్వంలోని ఎంపిక కమిటీ ఆయనను విదేశీ అధ్యయన పర్యటనకు ఎంపిక చేసింది. పిఆర్‌టియు మండల అధ్యక్షుడు కట్ట రాజమౌళి, కార్యదర్శి అనుముల రాజన్న, ఉపాధ్యాయులు కె. రాజేశం, సుజాత హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

ప్రజాపక్షం / బెల్లంపల్లి : బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గాంధీజీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టిపిసిసి సభ్యుడు చిలుముల శంకర్, ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకుడు మల్లారపు చినరాజం, కౌన్సిలర్ చింతల వసంత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

### బాలల సంరక్షణ అధికారి రావణ్ కుమార్

ప్రజాపక్షం / వాంకిడి : బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి బాలికల బంగారు భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని బాలల సంరక్షణ అధికారి రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని సరండి గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో బాల్య వివాహ రహిత భారత్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల చదువు అర్ధాంతరంగా ఆగిపోవడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు లేదా అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

## అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయికి ఎంపిక

ప్రజాపక్షం /నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ (ఎన్ఐడిజెఎఎం)లో చౌహాన్ సతీష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థి 300 మీటర్ల పరుగుపందెంలో పాల్గొని ప్రథమ స్థానం, అదేవిధంగా షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానం పొంది కేరళలో జరిగే జాతీయస్థాయి అథ్లెటిక్స్ మీట్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రవీంద్ర కుమార్ ఫిజికల్ డైరెక్టర్ దర్శనం దేవేందర్ లు పేర్కొన్నారు.సతీష్ జాతీయస్థాయిలో కూడా రాణించి పాఠశాలకు మరియు గ్రామానికి మంచి పేరు తేవాలని పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

### బాధిత కుటుంబానికి రూ. 26,500 ఆర్థిక సాయం

ప్రజాపక్షం /సోన్ (నిర్మల్) : గుండెపోటుతో మరణించిన నిర్మల్ జిల్లా సోన్ మండలం, సోన్ గ్రామానికి చెందిన బక్కూరి రాజు కుటుంబానికి 'గల్ఫ్ సోన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం (అక్టోబర్ 01) రూ. 26,500 ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ బాధిత పేద కుటుంబానికి రానున్న రోజుల్లోనూ అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.యూఏఈ అధ్యక్షుడు గడ్డంద నరేందర్‌తో పాటు సోన్ టీమ్ సభ్యులు అష్టం మధు, దేవుడోల్ల మహేష్,గాండ్ల రాకేష్,సంఘం దేవేందర్,కత్తి నరేష్,సతీష్ ఆడెపు,మహేష్ పిండి, కొక్కుల నవీన్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

### ఎస్‌సి డిపార్ట్‌మెంట్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి నేతలు

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పర్యటనకు వచ్చిన ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర వైస్ చైర్మన్, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ సమతా సుదర్శన్,ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు కట్ట శ్యామ్ సుందర్‌లను టీపీసీసీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నియోజకవర్గ చైర్మన్, కౌన్సిలర్ కత్తి నరేందర్ మరియు వైస్ చైర్మన్ సాయి తేజలు వారికి శాలువాతో ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ స్టేట్ సెక్రటరీ కొంతమ్ గణేష్, వినోద్, వికాస్,తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల హక్కుల కోసం గాంధీ విగ్రహం వద్ద నిరసన

ప్రజాపక్షం/హుజూరాబాద్ : దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని హుజూరాబాద్ ప్రెస్‌క్లబ్(టీయూడబ్ల్యూజె) అధ్యక్ష, కార్యదర్శులు కాయత రాములు, కామని రవీందర్ మండిపడ్డారు. ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయూ) పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట పాత్రికేయులు శాంతియుత నిరసన చేపట్టారు. రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పూర్తి స్థాయి క్యాష్ లెస్ హెల్త్ కార్డులు అందజేసి వైద్య భరోసా కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## ద్వారకా, సోమనాథ్ బయలుదేరిన నిర్మల్ డిపో యాత్ర బస్సు





ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి శుక్రవారం రోజు గుజరాత్ లో గల సోమనాథ్,ద్వారక కు ప్రత్యేక బస్సు బయలుదేరుతున్నట్లు డిపో మేనేజర్ కె.పండరి తెలిపారు.ఈ బస్సు నిర్మల్ నుండి బయలుదేరి మహారాష్ట్ర లో గల అహొండా నాగనాథ్,భద్ర మారుతి, గృష్ణేశ్వర్,ఎల్లోర, శని సిగ్నపూర్, షిర్డీ, నాసిక్, త్రియాంబకేశ్వర్, గుజరాత్ లో గల నిష్కలంక మహదేవ్, సోమనాథ్,ద్వారకా, నాగ నాగేశ్వర్,మరియు మధ్యప్రదేశ్ లో గల ఉజ్జయిని, ఓంకారేశ్వర్ దర్శించుకొని నిర్మల్ తిరిగి వస్తుందని ఆయన తెలిపారు.ఈ యాత్ర లో ఆరు జ్యోతిర్లింగాలు,14 పుణ్యక్షేత్రాలు దర్శించే భాగ్యం కలుగుతుందని ఈ యాత్ర వారం రోజులు కొనసాగుతుందని డిపో మేనేజర్ తెలిపారు.ఈ రోజు వెళ్తున్న బస్సు ఫుల్ అవ్వడం వలన ఇదే యాత్ర సోమనాథ్, ద్వారకా ఈ నెల 27 తేదీన భక్తుల కోరిక మేరకు మరో బస్సు పెట్టడం జరిగిందని అయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు.ఛార్జి 8640/ రూ!! లు 7 రోజుల యాత్ర.అలాగే ఈ నెల 13 వ తేదీన అహొండ నగనథ్ ,భద్ర మారుతి, గృషేశ్వర్ ఎల్లోర, మిని తాజమహల్ ప్రత్యేక బస్సు ఉంటుందని, రెండు రోజుల ప్రయాణానికి 2000 రూ!! లు ఛార్జి మాత్రమే ఉంటుందని ఆయబ తెలిపారు.ఈ బస్సుకు ముందస్తు బుకింగ్ చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రయనికులు కొరుకుంటె దసరా సెలవుల్లో మరిన్ని యాత్ర బస్సులు నడుపుతామని డిపోమేనేజర్ తెలిపారు.ఎల్లప్పుడూ ఇలాగే ఆర్టీసీ ని ఆదరించాలని మరిన్ని వివరాలకు 9959226003, 9440018549 లో సంప్రదించాలని ఆయన కోరారు.

## పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలి

### ఆర్డీవో ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలని ఐజేయూ పిలుపుమేరకు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్ , ప్రధాన కార్యదర్శి భూమయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆర్అండ్బీ గెస్ట్ హౌస్ నుండి గాంధీ పార్క్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీ పార్క్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. మహాత్ముని విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. డిమాండ్స్ డే నిరసన చేపట్టి, ఆర్డీవో దేవిదాస్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినంగా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ రంగాన్ని సమగ్రంగా సమీక్షించి, ఆధునిక యుగానికి అనువైన విధాన సిఫార్సులను రూపొందించడానికి ఒక కొత్త మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయడం అత్యవసరమన్నారు. పాత్రికేయులు, మీడియా సంస్థల భద్రత కోసం ఒక ప్రత్యేక కేంద్ర చట్టాన్ని రూపొందించాలన్నారు. పత్రికా రంగం భారత ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా పనిచేస్తుంది. స్వతంత్ర, సురక్షితమైన మీడియా వాతావరణం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి పునాది. శారీరక దాడులు,ఏకపక్ష నిర్బంధాలు,ఆన్‌లైన్ వేధింపులు, సంస్థాగత బెదిరింపులను ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. మీడియా సిబ్బంది తమ విధులను నిర్భయంగా నిర్వర్తించేలా చూడటానికి, కేంద్ర ప్రభుత్వం పాత్రికేయులను, మీడియా సిబ్బందిని, వార్తా సంస్థలను హింస,అనుచిత అణచివేత నుండి కాపాడే ఒక పటిష్టమైన, స్వతంత్ర జాతీయ చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 1955, 1958 చట్టాల కింద మొదటగా హామీ ఇవ్వబడిన ప్రత్యేక రక్షణలను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు.మీడియా ఉద్యోగుల కోసం రెండు దశాబ్దాల క్రితం, 2007లో ఏర్పాటు చేయబడింది. జీవన వ్యయాలు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగినప్పటికీ, ప్రభుత్వ, కార్పొరేట్ రంగాలలో జీతాలు ఎప్పటికప్పుడు సవరించబడుతున్నప్పటికీ, మీడియా కార్మికులకు చట్టబద్ధమైన వేతన సవరణలు అందలేదు. ముద్రణ, ప్రసార మరియు డిజిటల్ మీడియా సిబ్బందిని కలుపుకొని, న్యాయమైన, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా సర్దుబాటు చేయబడిన పరిహార నిర్మాణాలను సిఫార్సు చేయడానికి ఒక కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ళు, ఇళ్లస్థలాల సమస్య పరిష్కరించడంతోపాటు ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని, జర్నలిస్టులపై నిత్యం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తగిన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కు మద్దతుగా సీపీఐఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య, నిర్మల్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి కిరణ్, బిసి ఎస్సి ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు వై. సాయన్న, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామగిరి రవీందర్, ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ హైదర్ మద్దతుగా నిరసనలో పాల్గొని వారి గళం విప్పారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ గాండ్ల రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోమ ప్రమోద్ రెడ్డి, జిల్లా కోశాధికారి ప్రశాంత్, ఉపాధ్యక్షులు మనోజ్, వేణు, అశోక్, రవీందర్,సంయుక్త కార్యదర్శి హనుమాండ్లు, జిల్లా కమిటీ సభ్యులు మధు, రవి కుమార్,రాజేశం, లింగేష్, షిండే మహేష్, గౌతమ్,ఖానాపూర్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు సట్ల శంకర్, కెసర్, శాంకేత్, పర్వేజ్, సాజిద్, రాకేష్, ఉస్మాన్,శ్రీనివాస్ తదితరులున్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

ప్రజాపక్షం / తిమ్మాపూర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులు, బాలల రక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీ, కొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభల్లో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ పాల్గొని బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత భవిష్యత్‌పై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలను నిర్వహించడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని వివరించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువతతోపాటు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. బాల్య వివాహం జరుగుతున్నట్లు లేదా జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించి ప్రత్యేక తీర్మానం చేయించారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### తహశీల్దార్ బిర్వ, సర్పంచ్ కొడప ప్రకాష్

ప్రజాపక్షం / జైనూర్ : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన పేద కుటుంబాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ బిర్వ, సర్పంచ్ కొడప ప్రకాష్ అన్నారు. శుక్రవారం జైనూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్‌తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డుల ద్వారా పేదలకు నిత్యావసర సరుకులతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద్ రావ్, వార్డు సభ్యులు షేక్ రహీం, షేక్ నష్ను, బుతాలే కిరణ్, షేక్ ఇసాక్, మాలన్ బి, అమృత్, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అడవుల రక్షణ అందరి బాధ్యత

### ఎఫ్ఆర్ఒ ఎం. అనిల్ కుమార్

ప్రజాపక్షం / పెంచికల్‌పేట : పర్యావరణ సమతుల్యత కోసం అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పెంచికల్‌పేట ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎం. అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా శుక్రవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎల్లూర్ ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి ఎల్లూర్ నుంచి ఎల్కపల్లి గ్రామం వరకు భారీ ర్యాలీ చేపట్టి, నినాదాలతో ప్రజల్లో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అటవీ సంపదను అరికట్టడం, వన్యప్రాణులకు హాని తలపెట్టకుండా వాటి సహజ ఆవాసాలను కాపాడుకోవడం సామాజిక బాధ్యతని తెలిపారు. డిప్యూటీ రేంజ్ అధికారి అస్మా, సెక్షన్ అధికారులు అహ్మద్ అలీ, గోవింద్, బీట్ అధికారులు సతీష్, కళ్యాణ్, సంగదీప్, స్వర్ణలత, ఉపాధ్యాయులు రాజేష్, రాథోడ్ గోకుల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితోనే గ్రామ స్వరాజ్యం సాధ్యం

### సర్పంచ్ బెండారే కృష్ణాజి

ప్రజాపక్షం / వాంకిడి : గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రజలంతా సమష్టిగా పనిచేసినప్పుడే గ్రామాభివృద్ధి సాధ్యమని బంబార సర్పంచ్ బెండారే కృష్ణాజి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని బంబార గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత గాంధీజీ చిత్రపటానికి సర్పంచ్, పంచాయతీ ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సమస్యలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై గ్రామస్తులతో విస్తృతంగా చర్చించారు. సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింసా మార్గాల్లో నడుస్తూ గ్రామ స్వరాజ్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### ఉదారతను చాటుకున్న పాఠశాల విద్యార్థులు

ప్రజాపక్షం/బోథ్ : విద్యార్థులలో పాఠశాల దశ నుండే సామాజిక స్పృహ,నాయకత్వ లక్షణాలను పెంపొందించాలనే లక్ష్యంతో యూ టర్న్ ప్లే అండ్ ప్రైమరీ స్కూల్ యాజమాన్యం చేపడుతున్నయూటర్న్ స్మార్ట్ లీడర్ ప్రోగ్రాం క్రింద కైండ్ ఇండియా లో భాగంగా బోథ్ మండలంలోని యూ టర్న్ ప్లే అండ్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు తమ ఉదారతను చాటుకున్నారు. బంగారు గూడ లో గల పలువురు పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు.యూ టర్న్ విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విడిసి భవనానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/ముథోల్ : మండల కేంద్రమైన ముథోల్ లోని విడిసి భవన నిర్మాణానికి శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విడిసి గ్రామంలోని ప్రతి ఒక్క సమాజానికి సమ ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధిలో సమాజ ఐక్యతతో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు.ముథోల్ గ్రామ విడిసి ఐక్యతతో పనిచేస్తోందని అభినందించారు.గ్రామంలోని విడిసి ఐక్యతతో ఉంటే సమాజం సన్మార్గంలో నడుస్తుందని తెలిపారు.ముథోల్ విడిసి ఐక్యతను అభినందిస్తూ రాబోయే రోజుల్లో సైతం ఇదే ఒరవడికను కొనసాగిస్తారని ఆకాంక్షించారు. భూమిపూజ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే రామారావు పటేల్ ను,కాంట్రాక్టర్ లతీఫ్ ను సంఘ శాలువాతో ఘనంగా సన్మానించారు.మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్,అనిల్,బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న,నాయకులు సుదర్శన్,గడ్డమొల్ల సుభాష్,తాటివార్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం / కాసిపేట :** మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటిస్తూ భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందని కాసిపేట మండల పరిషత్ ప్రత్యేక అధికారిణి నీరటి రాజేశ్వరి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ సత్యనారాయణ సింగ్, ఎంపిఒ సఫ్దర్ అలీ, ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, సీనియర్ సహాయకుడు లక్ష్మీ నారాయణ, రాజమణి, పాల్గొన్నారు.

**సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) మండలవ్యాప్తంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రహీముద్దీన్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ కోట ప్రసాద్, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఒడ్డేటి నాగమణి, ఉపసర్పంచ్ ప్రశాంత్ గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిఒ వినోద్, ఎపిఒ చంద్రయ్య, తహసీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల సిబ్బంది, వేంపల్లి గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**బోథ్ :** జాతిపిత మహాత్మా గాంధీ 157వ,జయంతి వేడుకలను బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లె పువ్వుల సత్య నారాయణ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించారు.మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వార్డ్ మెంబర్స్ షాకీర్,గిరీష్,కౌసర్,దొరా శేఖర్, శ్రీకాంత్ రెడ్డి,పన్నాల శేమేందర్ రెడ్డి,సందీప్,బీమా బుచన్న,రవి,అమీరుద్దీన్ ,జగన్,హాసిఫ్,రాజేశ్వర్,గుణవంతురావ్, మసూద్, జాకీర్, సలీం,అబ్దుల్ అజీమ్, అజ్మత్, పోశెట్టి,గంగాధర్,బుచ్చన్న,రైతులు పాల్గొన్నారు.

**లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామపంచాయతీలలో సర్పంచులు,పంచాయతీ సెక్రటరీలు అధికారులు వార్డు సభ్యులు గ్రామస్తులు గాంధీజీ విగ్రహాల వద్ద నివాళులు అర్పించి 157 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎందరో పోరాట యోధులకు ప్రేరణగా నిలిచి,శాంతి మార్గంలో నడిచేలా చేసింది భారత స్వాతంత్రోద్యమ నాయకుడు, అహింసా వాది మహాత్మా గాంధీ అని తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా ఐక్యత, శాంతి సామరస్యాన్ని సాధించడంలో అహింస పాత్ర ఎంత గొప్పదో తెలియజేశారు.ఆయన చేసిన మరిన్ని సేవలను కొనియాడారు.

**తానూర్ :** మండలంలోని ఆయా గ్రామాలతో పాటు, మం డల కేంద్ర,గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి స్థానిక సర్పంచ్ జాదవ్ సుగంధబాయి మాధవరావు పటేల్,పూలమాల వేసి నివాళులర్పించారు.ఉప సర్పంచ్ షేక్ ఫరూక్,పంచాయతీ కార్యదర్శి షఫీక్,ఏపీఓ శివలింగయ్య,మాజీ సర్పంచ్లు తాడేవార్ విట్టల్,ధర్మోడ్ రాములు,వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

**నిర్మల్ రూరల్ :** హైదరాబాద్ నాంపల్లిలోని గాంధీ భవన్లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజహరుద్దీన్, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్‌లు పాల్గొని నివాళులర్పించారు



సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్‌తో పాటు మహిళా కాంగ్రెస్, NSUI, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**దిలావర్‌పూర్ :** మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలలో మహాత్మా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు.కంజర్ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రధాన కూడలిలో ఉన్న విగ్రహానికి, గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ షేర్ చందు, ఉప సర్పంచ్ బరుకుంట గంగారాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిమ్మ సాయన్న, మూఢ రాము, మగ్గిడి ముత్యం,వీబీజీ రాంజీ సాంకేతిక సహాయకులు వెంకట్ రామ్,సుధాకర్, పాల్గొన్నారు.

**నిర్మల్ టౌన్ :** నిర్మల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో అక్టోబర్ 2న గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం శాంతి, అహింసా మార్గాల్లో పోరాడిన మహనీయుడు గాంధీజీ అని,ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో పలువురు జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



**నిర్మల్ టౌన్ :** గాంధీ జయంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలోని గాంధీ పార్కులో మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అహింస, సత్యాగ్రహ మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీజీ ఆశయాలైన సత్యం, శాంతి, ఐక్యత నేటి సమాజానికి ఆదర్శప్రాయమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారుమార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి,మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

**జగిత్యాల : మహాత్మా** గాంధీ సిద్ధంతాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలనిజగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు.ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలుఅందించిన మహనీయుడు, జాతిపిత ,మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గురువారం జగిత్యాల కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు.దేశానికి స్వతంత్ర్యం రావడానికి అహింస, శాంతి సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని దేశ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనేలా ఉపన్యాసలిస్తూ, పాదయాత్రలు చేస్తూ దేశ స్వతంత్ర పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన ఆ మహనీయున్ని నిత్యం స్మరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఉన్నారు.



**ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని గాంధీ చిత్రపటాలకు తహసిల్దార్ బీఎస్ఎస్ వరప్రసాద్, ఎంపీవో రామకృష్ణ రాజు వేరువేరుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్,ఆయా కార్యాలయాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

**మల్లాపూర్ :** మల్లాపూర్ మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాలలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ మేరకు ఆయా గ్రామాల్లోని గాంధీజీ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వేడుకలు జరిపించారు. సర్పంచులు తోట శ్రీనివాస్ చిట్యాల లక్ష్మ ణ్, తోట మాధురి రాజారెడ్డి, డప్పుల పద్మ నరసయ్య,ఆయాగ్రామాలు ఉప సర్పంచ్లు,ప్రజా ప్రతినిధులు, ఉన్నారు.



**మెట్‌పల్లి :** గాంధీ జయంతి సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని ఏషియన్ థియేటర్ సమీపంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కౌన్సిలర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, కార్యవర్గ సభ్యులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



**గొల్లపల్లి :** గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ( కెజిబివి) లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జాతీయ పిత మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిర్ర దిలీప్, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జెల్ల అనిల్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురంశెట్టి గౌతమ్, గోవిందపల్లి సర్పంచ్ మ్యాక స్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కట్ట లక్ష్మ ణ్, ముఖ్య నాయకులు చాడ సత్తన్న, పస్తం నారాయణ, సతీష్ గౌడ్, రామ్మోహన్ రెడ్డి, రాజారావు, స్వామి, వేములవాడ మల్లేష్, ఎర్ర హరీష్, పాఠశాల సిబ్బంది ,విద్యార్థినులు,తదితరులు పాల్గొన్నారు.

**సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో శుక్రవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం ముందు ఉన్న గాంధీజి విగ్రహానికి సర్పంచ్ కొలపాక రాధ రాజు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సత్యం, అహింసాతో స్వాతంత్ర్య పోరాటానికి కొత్త దిశ చూపిన మహాత్ముడు అని అన్నారు. యువకులు, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, జిపివో శంకరయ్య, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్ల :** సత్యాగ్రహం, అహింసా మార్గాలతో స్వాతంత్ర్య సాధనకు గాంధీజీ చేసిన కృషి చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి, చొప్పదండి ప్రకాశ్, గడ్డం నరసయ్య, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, రాగుల జగన్, కౌన్సిలర్లు వెంగళ లీల లక్ష్మీ నరసయ్య, కూరపాటి శ్రీశైలం, లింగంపల్లి గంగరాజు, బొద్దుల శ్రీనివాస్, మల్లేశం, ఆడెపు ప్రసాద్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

**గన్నేరువరం :** గన్నేరువరం మండలంలోని మాదాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గాంధీజీ చూపిన అహింస, సత్యం, శాంతి మార్గాలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని గ్రామ అభివృద్ధికి, పరిశుభ్రతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**కొత్తపల్లి :** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కొత్తపల్లిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పొన్నం సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి, సేవా మార్గాలను ఆచరించి సమాజ అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు గాంధీ అని కొనియాడారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్మ ప్రతాప్ రెడ్డి, సంగేమ్ మునిందర్, కూతటి శ్రీనివాస్, రాపర్తి రాజు, గుర్రం అభిషేక్, గున్నాల కార్తిక్, నల్ల సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ముత్తారం :** ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హరిపురం గ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా గ్రామంలో గ్రామ సభను కూడా ఏర్పాటు చేశారు.ఈ గ్రామ సభలో గ్రామ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ఏఎన్ఎమ్ కళావతి, మేట్ రవి,గ్రామస్తులు గుర్రాల రాజయ్య,శేరు చంద్రమౌళి,చేనవేన సతీష్,రామంచ రాజు,ముల్లు పిల్లి ఓదెలు, గ్రామ సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

**రామగిరి :** రామగిరి మండల కేంద్రంలోని పన్నూరు సెంటర్‌లో రామగిరి మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సత్యం,అహింస,శాంతి, సహనం అనే మార్గాలను ప్రపంచానికి చాటిన మహాత్మా గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ పోషించిన కీలక పాత్రను,దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.పైడ శ్రీనివాస్,పల్లెర్ల శ్రీధర్,గుండా రాధయ్య,ఇల్లందుల కరుణాకర్,తోట ప్రసాద్, రావికంటి అరవింద్,యెల్లెంకి చంద్రమౌళి,మాజీ ఎంపీటీసీలు మొలుమూరి శ్రీనివాస్,పంజాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

**అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు దారవేణి ప్రశాంత్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్యగౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

**అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచి గాదె స్రవంతి సుధాకర్ ఆధ్వర్యంలో విబిజి రాంజీపై గ్రామసభ నిర్వహించారు. గ్రామ కార్యదర్శి రమేష్, ఉప సర్పంచి ఐలవేని అనసూర్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**గోదావరిఖని :** గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ రామగుండం నగర అధ్యక్షుడు ఎండి.ముస్తాఫా ఆధ్వర్యంలో గాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీ విగ్రహానికి, శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటి మేయర్ పాతపెల్లి ఎల్లయ్య యాదవ్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**గోదావరిఖని :** గోదావరిఖనిలోని సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆర్జీ1 ఏరియా ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం బేడెన్ పావెల్ పార్క్‌లో సర్వమత ప్రార్థనలు నిర్వహించి అనంతరం గోదావరిఖని చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ విద్యానికేతన్, సెయింట్ పాల్స్, గుడ్ మార్నింగ్, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ నుంచి సుమారు 50 మంది స్కౌట్స్, గైడ్స్ పాల్గొన్నారు. గాంధీజీ సత్యం, అహింస సిద్ధాంతాలను విద్యార్థులు అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్స్, గైడ్ కెప్టెన్స్ విజయ, నీలిమ, లక్ష్మీ కుమారి, జి.కుమార్, సతీష్, పి.కుమార్, రాజేశం, డి.కుమార్‌లు పాల్గొన్నారు.

